ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 03 జనవరి, 2026 | పేజీలు :08

## మైనర్ నీటిపారుదల జనగణన ప్రారంభం



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాలలో 2023 24 వ్యవసాయ సంవత్సరాన్ని రిఫరెన్స్ సంవత్సరంగా ఉపయోగించి ఏడవ మైనర్ నీటిపారుదల గణనతో కలిపి నీటి వనరుల జనాభాగణనను పూర్తిగా డిజిటల్ మోడ్‌లో నిర్వహించడం ప్రారంభిస్తున్నట్లు తహసీల్దార్ నవీన్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని రుక్మాపూర్‌లో గొల్ల ఆగయ్య అనే రైతు వ్యవసాయబావి వద్ద ఎంపిఎస్‌వో చే గ్రామపాలన అదికారులకు సర్వే శిక్షణ ఇచ్చారు. గ్రామరైతులందరూ తమ బావులు, బోర్‌ల, చెరువుల వివరాలు సంబంధిత గ్రామపాలన అధికారులకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ పరిశీలకులు 1, 2, గ్రాపాలన అధికారులు, రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వింత వ్యాధులతో కుక్కల విహారం

**వ్యాధుల బారిన పడుతున్న వీధి కుక్కలు**
**వింత వ్యాధులతో గ్రామాల్లో సంచరిస్తున్న వైనం**
**తమకు సోకుతాయేమో అని భయందోళనలో ప్రజలు**





**ప్రజాపక్షం/గొల్లపల్లి:** గ్రామాలు పట్టణాల్లోని వీధి కుక్కల్లో వ్యాపిస్తున్న వైరస్ ,చర్మ వ్యాధులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లకు ,మండల ,జిల్లా పాలన అధికారులకు బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు,మండల మున్నూరు కాపు అధ్యక్షులు చెవుల రవీందర్ విజ్ఞప్తి చేశారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వీధి కుక్కలకు ఫంగస్ వచ్చి వింత రోగాలు ,చర్మ వ్యాధులతో పిచ్చల విడిగా వీధులల్లో తిరుగుతున్నాయి . చాలా వీధి కుక్కలు వైరస్ లేదా చర్మ సంబంధిత వ్యాధుల (గజ్జి/స్కేబీస్) బారిన పడి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి. అనేక చోట్ల కుక్కల శరీరంపై గజ్జి లక్షణాలు వెంట్రుకలు ఊడిపోయి , చర్మంపై నల్లటి ఎర్రటి మచ్చలతో పుండ్లు కనిపిస్తున్నాయి.కుక్కలకు సోకిన ఎలర్జీ చర్మ రోగం అది వ్యాధిగా మారి ప్రజలకు సోకుతుందేమోనని గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు .ఈ వ్యాధి ప్రభావం కేవలం కుక్కలకే కాకుండా ఇతర జంతువులకు కూడా సోకే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తోంది. దీని వల్ల పశువులు, పెంపుడు జంతువులకు అలాగే పరిసర ప్రాంతాల్లో ఈ వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉంది. వీధి కుక్కలు కూడా జీవులే కావున వాటి ఆరోగ్యాన్ని కాపాడటం మన సామాజిక బాధ్యత కాబట్టి పశు వైద్య అధికారులు , నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రతి గ్రామం/పట్టణంలో వెటర్నరీ లేదా జంతు సంక్షేమ శాఖ ద్వారా వీధి కుక్కలకు ఉచిత వ్యాక్సిన్ , అవసరమైన ఇంజెక్షన్లు అందించే కార్యక్రమం నిర్వహించాలి. వ్యాధి సోకిన కుక్కలకు చర్మ వ్యాధి చికిత్స (గజ్జి నివారణ మందులు/ఇంజెక్షన్లు) ఇవ్వాలి. అవసరమైతే ప్రత్యేకంగా జంతు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధి వ్యాప్తి నివారణపై గ్రామ/పట్టణ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. వీధి కుక్కల ఆరోగ్య సంరక్షణ కోసం దీర్ఘకాలిక పరిష్కార ప్రణాళిక రూపొందించాలి. అలాగే వాటి సంతాన నియంత్రణ (స్టెరిలైజేషన్ )తక్షణమే చేపట్టాలి. ఈ సమస్యను ప్రభుత్వం మానవతా దృక్పథంతో, ప్రజారోగ్యం , జంతు సంక్షేమం కోణంలో పరిశీలించి వీలైనంత త్వరగా తగిన నివారణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రేషన్ దుకాణలను ఆకస్మికంగా
## తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ డివిస్‌పి



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ మండలంలో విద్యనగర్, బర్కత్‌పూర, సుభాష్ నగర్, శ్రీరామ్‌నగర్, అంబేద్కర్ నగర్, శాంతినగర్, తర్లపాడ్ గ్రామానికి చెందిన రేషన్ దుకాణాలను శుక్రవారం టాస్క్ ఫోర్స్ డీఎస్పీ శేఖర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసారు. తను మాట్లాడుతూ ప్రతీ దుకాణా లైసెన్స్, దుకాణం బోర్డులు అందరికి కనిపెంచేలా పత్రులను దుకాణం గోడకు లబ్ధిదారులకు కనబడేలా పెట్టాలన్నారు. ప్రతినెల సకాలంలో సరుకులు పంపిణీ చేయాలని అన్ని కేంద్రాల్లో శుభ్రత పాటించాలన్నారు. తనిఖీ సమయంలో మూసి వున్న పలు దుకానదారులను హెచ్చరించడంతో పాటు బియ్యం తూకంలో 4 నుంచి 6 కిలోలు తక్కువ వచ్చిందని, ఇలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలి. దుకాణాలలో శుభ్రత పాటించాలి, ప్రజలు బియ్యం అమ్ముకోవద్దు తినాలి, బియ్యంలో పోషకలు ఉంటాయని, అన్నారు. ఆయన వెంట ఇంచార్జ్ ఎన్ఫోర్స్మెంట్ డీటీ కార్తీక్ రెడ్డి ఉన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సరం
## శుభాకాంక్షలు తెలిపిన టిఎన్‌జిఓస్

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** 2025 సంవత్సరం ముగించుకుని నూతన ఆశలతో 2026 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంలో పెద్దపల్లి జిల్లా టిఎన్జీఓ సంఘం సభ్యులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ కోయ శ్రీ హర్ష ను శుక్రవారం రోజున కలెక్టర్ ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్ఛంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గత సంవత్సరం పెద్దపల్లి జిల్లా ఉద్యోగులందరూ కలసికట్టుగా పని చేసి ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందదానికి కృషి చేశారని, ఈ సంవత్సరం కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించి పెద్దపల్లి జిల్లాను ఆదర్శంగా ముందు వరుసలో ఉంచాలని కోరారు. అనంతరం పెద్దపల్లి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు మరియు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జే ఏ సీ చైర్మన్ బొంకూరి శంకర్ మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేస్తూ విద్య, వైద్య రంగాల్లో జిల్లాను ముందు ఉంచి ప్రజలకు ఉన్నత విద్యా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు కల్పిస్తూ ఇతర మౌళిక సదుపాయాలు కల్పించడానికి అహర్నిశలు కృషి చేసే కలెక్టర్ మన జిల్లాకి ఉండటం అదృష్టకరమని,అదే విధంగా అన్ని డిపార్ట్మెంట్ ల ఉద్యోగులు కూడా కష్టించి పనిచేసి ఉన్నత స్థాయిలో సేవలు అందిస్తున్న పెద్దపల్లి జిల్లా ప్రతి ఉద్యోగులు ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వారి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ శ్రీనివాస్, అర్బన్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, కొమురయ్య, ప్రవీణ్, రాజాప్రసాద్, శ్రీధర్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, అఖిల్ లు మరియు అనిత, శిల్ప, సౌమ్యలు పాల్గొన్నారు.



# ప్రజలకు రక్షణ కల్పించి శాంతిభద్రతలు కాపాడండి

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని విలేజ్ అంతర్గాం గ్రామ బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన మద్యం బెల్టుషాపులను వెంటనే తొలగించాలని, మద్యంబాబుల వల్ల మహిళలు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సర్పంచి దారవేణి జ్యోతికి శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. బస్టాప్ వద్దకు వచ్చే బస్సులు, ఆటోల కోసం బెల్టుషాపుల ఎదుట గంటల తరబడి నిలబడి ఉండాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా బస్సులు, ఆటోలు దిగిన వారు కూడ ఈ బెల్టుషాపుల పక్క నుంచి గ్రామం లోపలకి వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు మద్యం విక్రయించడం, మద్యం తాగిన వారు అక్కడే తిష్ట వేయడం, గుమిగూడటం, మత్తులో అక్కడ ఉన్న వారిని దూషిస్తూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, వారి ఆగడాలు భరించలేకుండా పోతున్నారని, గొడవలు, ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. గ్రామంలో శాంతి భద్రతలు లేకుండా పోవ దానికి ప్రధాన కారణమైన బెల్టుషాపులను వెంటనే తొలగించాలని లేదా గ్రామ ప్రజలందరూ కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని సర్పంచికి చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు.



# రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో పారమిత విద్యార్థి ప్రతిభ

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్‌లోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి రాచమల్ల ఆద్య ఇటీవల రీడ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే రీడ్ ఇండియా సెలబ్రేషన్ అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొని గ్రాండ్ ఫినాలేకు ఎంపికైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యార్థులలో పుస్తకపఠనంపై ఆసక్తి కలిగించి విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశ్యంతో రీడ్ ఇండియాసంస్థ ఆధ్వర్యంలో చదువు, ఆలోచించు, స్పందించు అనే లక్ష్యంతో పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన ఈ రీడ్ ఇండియా పోటీలలో పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థి పాల్గొని తన అద్భుత ప్రదర్శనతో మొదటి రెండు రౌండ్లను ఎదుర్కొని విజయవంతంగా గ్రాండ్ ఫినాలేకు ఎంపికకావడం పారమిత పాఠశాలకు, జిల్లాకు గర్వకారణమని చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రీడ్ ఇండియా సెలబ్రేషన్ పోటీలో అద్భుత ప్రతిభ కనబరిచిన రాచమల్ల ఆద్యను పాఠశాల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రశ్మిత, వినోద్‌రావు, వియయం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయకర్త శ్రీనాథ్, గైడ్ టీచర్ చంద్రసేన, ఉపాధ్యాయులు అభినందించారు.



# డిటిఎఫ్ విద్యా సదస్సు విజయవంతం

**ప్రజాపక్షం/కరీంనగర్:** డిటిఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ లో తెలంగాణ రైసింగ్ 2047 విద్యారంగంపై ఈ నెల 4న నిర్వహించే విద్యా సదస్సును విజయవంతం చేయాలని డీటీఫ్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు అవాల నరహరి, చకినాల రాంమోహన్ ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ఉద్యమ కారుడు ప్రో. కోదండరాం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవ ప్రసంగం, పుస్తక ఆవిష్కరణ చేస్తారని, వీక్షణం పత్రికా సంపాదకులు ఎన్.వేణుగోపాల్ తెలంగాణ రైజింగ్ 2047 అనే అంశం పై విపులంగా మాట్లాడతారని, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, విద్యావంతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. డీటీఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్లల ఈశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ జిల్లా స్థాయి విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయి విజయవంతం చేయాలని కోరారు.

# గ్రామాభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తాం

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని మండలంలోని అడవి శ్రీరాంపూర్ సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ఉపేందర్ ప్రజాపక్షం కి శుక్రవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధిపై ఎలాంటి దృష్టి సారించారు..?సర్పంచ్: గ్రామంలోముందుగా విద్యుత్ తీగలు సరి చేయించాలని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఆఫ్ ఆన్ స్విచ్ ఏర్పాటు, మంచినీటి పైపు లైన్ లీకేజీలు, ఐమాస్ట్ లైట్ల మరమ్మత్తు పనులు చేపడ్తాం.సర్పంచ్ గా ప్రజలకు ఎలాంటి సేవలందిస్తారు..?సర్పంచ్: గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తా అందరితో మంచిగా పేరు తెచ్చుకోవాలని కృషి చేస్తాను, గ్రామం మరింత అభివృద్ధి చెందడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు.?సర్పంచ్: ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకుల కృషితో గ్రామంలో మురుగు కాలువలు, నిత్యం పారిశుద్ధ్య నిర్వహణ, సీసీ రోడ్లు వేయించటం, గ్రంథాలయం మంజూరు చేయించేదుకు కృషి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.గ్రామంలో ఎలాంటి మార్పులు తేవాలను కుంటున్నారు..?సర్పంచ్: ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనుకుంటున్నాను. గ్రామంలో మురుగు కాలువలు నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. నిరుపేదల కుటుంబాలకు మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ గృహాల మంజూరు కోసం కృషి చేస్తాను.అరులైన వారికి పింఛన్లు మంజూరు కోసం కృషి చేస్తాను.గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులందరూ తమకు సహకరించాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో తమకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు మరో వారు కృతజ్ఞతలు తెలిపారు.



# క్యాలెండర్ ఆవిష్కరించిన గ్రంథాలయ చైర్మన్

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** స్టేట్ టీచర్స్ యూనియన్ కొత్తపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ శుక్రవారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పుస్తకపఠనం, గ్రంథ పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో రీడింగ్ కార్నర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన చోట గ్రంథాలయ నిర్వహణ కోసం చరిత్ర, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందజేయనున్నట్లు తెలియజేశారు. పదవతరగతి ఫలితాల్లో జిల్లా ప్రథమస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్‌టియూ జిల్లా పూర్వ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్ట రవీంద్రచారి, కొత్తపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెలిచాల వెంకటస్వామి, తాదూరి మాధవస్వామి, ఎస్‌టియూ సీనియర్ నాయకులు కొట్టె లక్ష్మణరావు, చాడ మహేందర్ తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వైద్య,విద్యార్థినికి గాయాలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థినికి గాయాలైన సంఘటన కరీంనగర్ రూరల్ మండలంలోని తీగలగుట్టపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కరీంనగర్ రూరల్ సిఐ ఎ.నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ప్రతిమ మెడికల్ కాలేజీలో పిజి చదువుతున్న విద్యార్థిని మేఘన తన నివాసం ఉంటున్న తీగలగుట్టపల్లి గ్రామం నుంచి ప్రతిమ మెడికల్ కాలేజీకి తన స్కూటీపై వెళ్తుండగా ఒక కారు వచ్చి మేఘన స్కూటీని ఢీకొట్టింది. మేఘన కిందపడగా బలమైన గాయాలు కాగా స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ప్రతిమ వైద్య కళాశాలలో చేర్పి చికిత్స అందజేశారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మానం

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పొట్యాల గ్రామ సర్పంచి జాడి లోకేష్, ఉప సర్పంచి బొంధ్ల సురేష్‌లను గ్రామ మజీద్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాలతో సన్మానించారు. నూతన ప్రజాప్రతినిధులుగా గెలుపొందడం పట్ల వారిని అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచి లోకేష్ మాట్లాడుతూ గ్రామంలోని మజీద్, ముస్లిం సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని, వారికి అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ గౌస్‌పాషా, యాకూబ్ ఆలీ, మజీద్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/చొప్పదండి:** డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ 2026 క్యాలెండర్, కేబుల క్యాలెండర్లను డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉత్కం వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారి పి.మోహన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు కనుగంటి రాజమౌళి, సముద్రాల అంజయ్య, జిల్లా కౌన్సిలర్లు సురేందర్, వెంకటస్వామి, షరీఫ్, వీరేశంలు పాల్గొన్నారు.

# వార్డు సమస్యలపై మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**ప్రజాపక్షం/చొప్పదండి:** పట్టణంలోని 6వ వార్డులోని పలు సమస్యలపై శుక్రవారం వార్డు ప్రజలతో కలిసి అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కళ్లెపల్లి అరవింద్ మున్సిపల్ కమిషనర్ కె.నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. అలాగే పోచమ్మవాడలో త్రాగునీరు రావడం లేదని, సిసి రోడ్డు లేని ప్రాంతంలో పారిశుద్ధ్య కార్మికులు శుభ్రపరచడం లేదని, వార్డుల్లో పలు ప్రాంతాల్లో డ్రైనేజీ శిథిలావస్థలో ఉన్నదని వివరిస్తూ అట్టి సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు. సాతర్ల హన్మయ్య, కళ్లెపల్లి ఎవన్, సోమిడి అభిషేక్, కనకం శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్, కళ్లెపల్లి రిషి పాల్గొన్నారు.

# లక్ష్మాజిపల్లిలో మద్యం విక్రయిస్తే రూ.10 వేలు జరిమానా

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలంలోని లక్ష్మాజిపల్లిలో శుక్రవారం సర్పంచ్ ముస్కె రేణుక అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం అమ్మితే రూ.10 వేలు జరిమానా విధించేందుకు గ్రామ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. మద్యం వల్ల పెరుగుతున్న కుటుంబ కలహాలు, గొడవలకు చెక్ పెట్టేందుకు కుల సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అక్రమ విక్రయదారులను పట్టిస్తే వారికి రూ.2 వేలు పారితోషికం అందజేస్తామని పాలకవర్గం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:** తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి కేటాయించాలని, ఉద్యమకారులతో కలిసి తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కనకం కుమారస్వామి లు శుక్రవారం మానకొండూర్ మండల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. జాగృతి జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల భూమి ఇస్తానని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల దాటిన ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఆదిశగా చర్యలు తీసుకొని ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా మహిళ విభాగం నాయకురాలు అక్కం శివరాణి, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బాసవేణి రాజేందర్, యువజన నాయకుడు హుస్నాబాద్ రాజ్ కుమార్, మహిళ నాయకురాలు పోతల రూప తదితరులు పాల్గొన్నారు.

# పంటపొలంలో కొండచిలువ కలకలం

**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలం బ్రాహ్మణపల్లి శివారులోని పెద్దమోరి సమీపంలోగల రైతు పంట పొలంలో ఆరు అడుగుల పొడవు కలిగిన కొండచిలువ కలకలం సృష్టించింది. రైతులు పంట పొలాల్లో బిజీగా ఉన్న సమయంలో ఒడ్లు చెక్కుతుండగా ఒక్కసారిగా పొర కొండచిలువపై పడడంతో రైతు చాకచక్యంగా తప్పించుకున్నాడు. కొండచిలువగా గుర్తించి వెంటనే సమీపంలోని రైతులకు తెలియజేసి రోడ్డుపై దానిని పడవేసారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ పొలంలో ఒడ్లు చెక్కుతుండగా ఒడ్లు వెంట ఉన్న కొండచిలువ ఒక్కసారిగా బయటకు వచ్చిందని, దాన్ని గమనించి వెంటనే రోడ్డుపై వేయడం జరిగిందని, అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొండచిలువలు చెరువుల్లో చేరి రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని వాపోయారు.

# కస్తూర్బా గాంధీ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయిలో నిర్వహించిన వేస్ట్ టూ హెల్త్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో పాల్గొని ప్రథమ స్థానంలో గెలుపొంది ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ శుక్రవారంజిల్లా స్థాయిలో జరిగిన ఎగ్జిబిషన్ కార్యక్రమంలో మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని (వ్యర్థాల నుండి సంపద/ఆరోగ్యం) ఎగ్జిబిషన్లలో విద్యార్థులు వ్యర్థ పదార్థాలను ఉపయోగించి అద్భుతమైన కళాఖండాలు, ఉపయోగకరమైన వస్తువులు చేసి తమ ప్రతిభను చాటుకుంటున్నారు, దీనివల్ల పర్యావరణ స్పృహ పెరుగుతోంది, సృజనాత్మకత, పునర్వినియోగం, రీసైక్లింగ్ ప్రాముఖ్యతను ప్రదర్శిస్తున్నారు, దీనిలో విమానాల నమూనాలు, పేపర్ క్రాఫ్ట్స్, ప్లాస్టిక్ బాటిల్స్ తో చేసిన మొక్కల కుండీలు తదితర వస్తువులు తయారు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అధ్యాపకులతో పాటు ఎంఈఓ హరి ప్రసాద్ అభినందించారు.

## హోంగార్డ్ మధుకు ఆత్మీయ వీడ్కోలు

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల:** జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 31 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఎన్. మధు ను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ చంద్రయ్య పూలమాల వేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పోలీసు శాఖలో విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన మీ సేవలు మరువమని,పదవి విరమణ చేసిన అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని, ఎలాంటి సమస్య వచ్చిన తమని సంప్రదించవచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని అన్నారు. తను చేసిన సేవలకు అభినందించారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐ యాదగిరి పాల్గొన్నారు.

## పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం

**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం స్థానిక పద్మశాలి సంఘం లో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి మాట్లాడుతూ రాజన్న క్షేత్రం వేములవాడ మున్సిపల్ లో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు ప్రతాప రామకృష్ణ కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పనిచేసి మున్సిపల్ పై బిజెపి జెండా ఎగరవేయడానికి దోహదపడాలని అన్నారు. చెన్నమనేని వికాస్ రావు మాట్లాడుతూ ముందు కంటే బీజేపీ ఇప్పుడు బలంగా ఉందని మన పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రం మహేష్, సిరికొండ శ్రీనివాస్, కృష్ణస్వామి, సంటి మహేష్, రాజ్ కుమార్, రాధిక,వివేక్, రేగుల సంతోష్, వెంకన్న, అశోక్, శ్రీను పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని పలు గ్రామాలలోని బాధిత కుటుంబాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర రాం సుధాకర్ రావు శుక్రవారం పరామర్శించారు. జైనా గ్రామానికి చెందిన కొక్కెరకాని పోషిరెడ్డి గత నెల ఇరాక్ లో గుండెపోటుతో మరణించగా మృతుడి కుటుంబాన్ని రాం సుధాకర్ రావు పరామర్శించి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లి అధికారుల ద్వారా మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వగ్రామానికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, నల్లవెల్లి సృజన్ రెడ్డి ,సంగెపు గంగారాం, మధుసూదన్, వినోద్, శ్రీధర్, మల్లికార్జున్, రాజేష్, కాంతన్న పాల్గొన్నారు.

## పుట్టిన ప్రతి ఆడబిడ్డకూ ఐదు వేల ఫిక్స్డ్ డిపాజిట్



**ప్రజాపక్షం/వేములవాడ :** సమాజంలో ఎంత మార్పు వచ్చినా నేటికీ కొన్నిచోట్ల ఆడపిల్ల పుట్టగానే తల్లిదండ్రుల కళ్లలో ఆందోళన రేకెత్తుతోంది. భవిష్యత్తులో ఆమె చదువు, పెళ్లిళ్ల భారమవుతాయేమోనన్న భయం వారిని వెంటాడుతోంది. సరిగ్గా ఇక్కడే రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామ సర్పంచ్ కత్తెరపాక మంజుల సుధాకర్ ఒక అద్భుతమైన మార్పుకు నాంది పలికారు. ఆడపిల్ల పుడితే అది అదృష్టమని, ఆ బిడ్డ ఇంటికి మహాలక్ష్మి అని చాటిచెప్పడమే కాకుండా, ఆమె భవిష్యత్తుకు భరోసా ఇచ్చే బాధ్యతను కూడా తామే భుజానికెత్తుకున్నారు. నూతన సర్పంచులు కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా, సామాజిక మార్పు కోసం పని చేయాలన్న గొప్ప సంకల్పంతో కొదురుపాక సర్పంచ్ భరోసా అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నూతన సంవత్సర వేళ గ్రామంలో ఒక పండుగ వాతావరణం నెలకొంది. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని గ్రామంలోని ప్రతి ఆడబిడ్డకు చేరవేయాలనే లక్ష్యంతో సర్పంచ్ మంజుల సుధాకర్ తన ఐదేళ్ల పదవీ కాలంలో గ్రామంలో ఎవరికి ఆడపిల్ల పుట్టినా అండగా ఉంటానని ప్రకటించారు. ఈ బృహత్తర కార్యాన్ని ప్రారంభించేందుకు గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మంజుల సుధాకర్ దంపతుల ఈ మానవీయ కోణాన్ని, వారి సామాజిక బాధ్యతను కొదురుపాక ప్రజలు కొనియాడుతున్నారు. జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన నిర్ణయం తీసుకున్న ఈ సర్పంచ్ దంపతుల ఆలోచనా విధానం ఇప్పుడు ఇతర గ్రామాలకు కూడా దిక్సూచిగా మారింది.

## చలికాలంలో రక్తం చిక్కగా మారి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం




**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల :** చలితో రక్తం చిక్కగా మారడం, రక్తనాళాలు కుంచించుకుపోవడం వల్ల గుండెపై, మెదడుపై ఒత్తిడి పెరిగి హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంటుందని కరీంనగర్ మెడికవర్ వైద్యులు సూచించారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించి చలికాలంలో వచ్చే వివిధ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. చలికాలంలో ఆల్కహాల్ సేవించడం, తక్కువగా నీళ్లు తాగడం కూడా ప్రమాదకరమని, షుగర్, బీపీ స్థాయులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. వృద్ధులు, పిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైరిస్ పేషెంట్లలో చిన్న ఇన్ఫెక్షన్స్ కూడా నంజులాగా తయారై ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లే ప్రమాదముందన్నారు. స్వంత వైద్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించి మందులు వాడాలన్నారు. ఎలాంటి ఎమర్జెన్సీ వ్యాధులకైనా మొదటి గంట గోల్డెన్ అవర్ అని ఆ సమయంలో ఆసుపత్రికి తీసుకువస్తే రిస్క్ తక్కువగా ఉండి ప్రాణాలు కాపాడేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. మెడికవర్ ఆసుపత్రిలో మల్టీ ఆర్గన్ ఫెయిల్యూర్ కేసులకు చికిత్స అందించేందుకు అర్హత కలిగిన 24 గంటల పాటు పనిచేసే 45 మంది వైద్యులు, క్రిటికల్ కేర్ వైద్యులతో కూడిన 5 ఐసీయూలు, ఎమర్జెన్సీ టీం కలిగిన ప్రత్యేక ఎమర్జెన్సీ విభాగం, 30 మంది కన్సల్టెంట్లు, డయాలసిస్, సిటీస్కాన్, ఎంఆర్ఐ వంటి సదుపాయాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, కార్డియాలజిస్టు డా. అనీష్‌పబ్బ, పాల్గొన్నారు.

## రానున్న కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రాబోవు మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలనీ,కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని పరిపాలనాను ప్రజల్లోకి తీసుకువేళ్లాలని, రామగుండం కార్పోరేషన్ పై గులాబీ జెండా ఎగురాలని, గులాబీ సైనికులు గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుకోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం 8 కాలనిలో బీ.ఆర్.ఎస్ పార్టీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు గులాబీ సైనికులు సిద్ధం కావాలని, త్వరలో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో పిలుపునిచ్చారు. అబద్ధపు హామీలకు రెండేళ్లరేవంత్ సర్కార్ చేతగాని పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు నాడు జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను తొలి సీఎం కేసీఆర్ పట్టుబట్టి కారుణ్య నియామకం ద్వారా మళ్లీ అమలు చేయించి సింగరేణి సంస్థకు పురుడు పోశాడని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం కారుణ్య నియామకాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు.అమలు కానీ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి విధ్వంస పాలనతో రెండేళ్లు గడిపిందని, ఈ రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు.అధికార బలం, ధన బలంతో ఓట్లను కొనేందుకు ప్రయత్నాలు చేస్తారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, ఈ విషయంలో కార్యకర్తలు సైనికుల పనిచేసి రామగుండం కార్పొరేషన్ లో గులాబీ జెండా ఎగిరేల కష్టపడి పనిచేయాలన్నారు. 8 వ కాలనీ బీ.ఆర్.ఎస్ పార్టీపట్టణ అధ్యక్షుడు మేడి సదానందం అధ్యక్షతనా జరిగిన సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మందల కిషన్ రెడ్డి, కొంద్ర స్టాలిన్ గౌడ్, బాదే అంజలి దేవి, నాయకులు పులి రాకేష్, బాలరాజు, సుజాత, స్వరూప, రోజా, రవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు టిజిఓఎస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం(టిజిఒఎస్) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ తెలిపారు. అదేవిధంగా జిల్లా అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, వేణులను కూడ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. జిల్లా ఉన్నతాధికారులకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో అసోసియేషన్ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, కోశాధికారి కె.కరుణాకర్, ఉపాధ్యక్షులు ఎండి.సాజిద్ ఆలీ, కార్యాలయ కార్యదర్శి వి.రవీంద్రనాథ్, సంయుక్త కార్యదర్శి ఆర్.అలేఖ్య పటేల్ ఉన్నారు.

## ఉప సర్పంచ్‌కు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన దొంతుల రాకేష్‌ను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ మండల కేంద్రంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలు వేసి సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్, ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్,సభ్యులు గౌరిశెట్టి సత్యనారాయణ,కోటగిరి శ్రీనివాస్, ఐతు చంద్రశేఖర్,ఎల్లంకి సత్యనారాయణ, మల్యాల వెంకట రాజం, కజ్జం రమణయ్య, చెక్కిలం రమణయ్య, అనంతుల నాగభూషణం, కట్కూరి రవీందర్,ఎల్లంకి సత్యనారాయణ,ఎల్లంకి సుమన్,ఎల్లంకి రాజు, కట్కూరి వీరేశం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** శుక్రవారం రోజున స్థానికజిల్లా ప్రజా పరిషత్తు పెద్దపల్లి ముఖ్య కార్యనిర్వహణాదికారి చే కార్యాలయము లొ తెలంగాణ పంచాయతిరాజ్ మినిస్టరియల్ ఉద్యోగుల సంఘము పెద్దపల్లి జిల్లా శాఖ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు రంగు రవి, గౌరవ అధ్యక్షులు ఎం రమేష్ ,ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి ,పూర్ణచంద్ర రావు ,కరుణాకర్ ,రామకృష్ణ ,కోటేష్ ,రమన నరేందర్, రాజ కొమురయ్య జిల్లా పరిషత్తు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిఎం

**ప్రజాపక్షం/రామగిరి :** గురువారం నూతన సంవత్సరం సందర్భంగా జీఎం కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు కేక్ ను కట్ చేసి జీఎం కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని అన్నారు. కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి బి.టి.మురళి కృష్ణ, సుధాకర్ రెడ్డి, యాదయ్య, రామ్మోహన్, రాజా రెడ్డి, బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, శంకర్, సుదర్శనం, సురేఖ, రాజేశ్వరి,అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉప సర్పంచ్‌ను సన్మానించిన వైద్య సిబ్బంది

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్ష కొండ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఫోన్ కంటి చిన్న వెంకట్, ఉప సర్పంచ్ జయసామెల్, వార్డు మెంబర్లను శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో పల్లె దావకాన వైద్య సిబ్బంది ఎం.ఎల్ హెచ్ పి. గణేష్, ఏఎన్ఎం భవాని, ఆశా వర్కర్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ సభ్యులు రాజేష్, రక్షక్, శోభన్, బొబ్బిలి కిషోర్ మహర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పల్లె దవఖానలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అదేవిధంగా గ్రామ ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాన్కంపేట్ నూతన పాలకవర్గం తొలి సమావేశం

### అశోక్ సాగర్ వద్ద ట్యాంక్ బండ్ ఏర్పాటుకు తీర్మానం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని జాన్కం పేట్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గ ప్రథమ సాధారణ సమావేశం సర్పంచి సుంచనకోట అనురాధ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలను ఈ సమావేశంలో చర్చించి ఆమోదించారు. ఇందులో భాగంగా పర్యా టక రంగాన్ని ప్రోత్సహించే దిశగా గ్రామ శివారులోని అశోక్ సాగర్ చెరువు కట్టపై ట్యాంక్ బండ్ ఏర్పాటు చేయాలని మొదటి తీర్మానంగా ఏకగ్రీవంగా నిర్ణయిం చారు. దీని వల్ల స్థానికులకు ఆహ్లాదకరమైన వాతావ రణం అందుబాటులోకి వస్తుందని సభ్యులు అభిప్రా యపడ్డారు. అలాగే గ్రామ పరిపాలన సౌలభ్యం కోసం ఆధునిక హంగులతో కూడిన నూతన గ్రామ పంచా యతీ భవన నిర్మాణానికి పాలకవర్గం తీర్మానం చేసింది. గ్రామంలో శానిటేషన్ మంచినీటి సరఫరా విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా చూడాలని అధికారులను, సిబ్బందిని సర్పంచి ఆదేశించారు. మురుగు కాల్వల శుభ్రత, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయిం చారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ.. వార్డు సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో జాన్కంపేట్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీనిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ఈ పాలక వర్గం పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. పాలకవర్గ సభ్యులందరూ గ్రామాభివృద్ధికి తమవంతు సహకారం



అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచి నీలం కృష్ణ, పంచాయతీ కార్య దర్శి సందీప్, వివిధ వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుధ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** గ్రామాలలో పారిశుధ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉపాధి హామీ పనులు , ఇందిరమ్మ ఇండ్ల , ఇంది రమ్మ ఇండ్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వ హించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సాంకేతిక సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించామని, ఏఈ లు ఇండ్ల గ్రౌండింగ్ పై అధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఇండ్ల నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పీడీ హౌసింగ్ కు రిపోర్ట్ పంపాలని కలె క్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబం ధించి నరేగా చెల్లింపులు సకాలంలో జరిగేలా చూడా లని అన్నారు. నరేగా సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల పనులు వివరాలు వెంటనే నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. నరేగా సిబ్బంది అటెండెన్స్ పక్కగా నమోదు చేయాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు 45 రోజుల లోగా ఎన్నికల వ్యయ వివరాలు సమర్పించాల్సి ఉంటుందని లేని పక్షంలో అభ్యర్థి పై అనర్హత వేటు పడే అవకాశం



ఉందని కలెక్టర్ తెలిపారు. గెలుపోటములతో సం బంధం లేకుండా పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన ప్రతి ఒక్కరు ఎన్నికలు ముగిసిన 45 రోజుల లోపు ఎన్నికల వివరాలను సమర్పించాలని కలెక్టర్ పేర్కొ న్నారు.పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణకు మండల పంచాయతీ అధికారులు బాధ్యత తీసుకోవా లని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో ఓపెన్ ప్రదేశాల లో చెత్త ఉండడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. పం చాయతీలలో అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం జరిగితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులను విధుల నుంచి తొలగించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల పరిధిలో అక్రమ నిర్మాణాలు జర్గకుండా చూడడం పంచాయతీ కార్యదర్శుల బాధ్య తని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా త్రాగు నీటి సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు చేప ట్టాలని కలెక్టర్ తెలిపారు.ఎవరికి మంజూరు చేస్తున్నాం, అక్కడ మొక్కలు ఎన్ని పెరుగుతున్నాయి వంటి అంశాలను పరిశీలించాలని అన్నారు. జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపిడీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రాష్ట్ర టీచర్స్ ఫెడ రేషన్ 2026 కాలమానిని డీఈఓ అశోక్ శుక్ర వారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సంవ త్సరం జరగబోయే వార్షిక పరీక్షల్లో రాష్ట్రం లోనే జిల్లాను అగ్రగామిగా నిలపాలని అందుకు ప్రతిఒక్క ఉపాధ్యాయుడు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రవీన్‌కుమార్ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే భిన్నంగా ఈసారి పదవ తరగతి విద్యార్థుల కోసం విద్యాశాఖ అదనపు సమయాన్ని కేటాయించామని, సిబి ఎస్సీ తరహాలో విద్యార్థుల ప్రిపరేషన్‌కు సమయం ఇవ్వటంతో విద్యార్థుల మానసిక ఆందోళన తొలగి ఉత్తమ ఫలితాలు సాధిస్తార న్నారు. కృష్ణారెడ్డి, సీతయ్య, ఎంఈఓ సాయి రెడ్డి, సాయిలు, సమత, శ్రీనివాస్, ఝాన్సీ రాణి, రవీందర్, సత్యనారాయణ, మురళి, లింగారెడ్డి, జయసాగర్ పాల్గొన్నారు.



# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సన్నాహక సమావేశం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఇంటర్ ప్రాక్టీకల్ పరీక్షలకు సన్నాహక సమావేశం నిర్వహించినట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. 202526 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో భాగంగా ప్రాక్టీకల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుంచి ప్రారంభమ వుతున్న సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కు మార్ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం సన్నాహక సమావేశంలో ఇంటర్ విద్యాధికారి మాట్లాడారు. జిల్లా లోని ప్రైవేట్, ప్రభుత్వ, ఎయిడెడ్ అన్ని గురుకులకళాశా లలో ఈ ప్రాక్టీకల్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయటం జరుగుతుందన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి ఆయా కళాశాలలకు విడతల వారిగా ఫిబ్రవరి 2 నుండి 21 వరకు ప్రాక్టీకల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలిపారు. ఆర్టీసీ అధికారులు విద్యార్థులు



ప్రయోగ పరీక్షలకు సమయానికి హాజరయ్యేలా ఉదయం 8.30 గంటలవరకే సెంటర్లకు చేరేలా బస్సులను నడపా లని విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యుత్ అధికారులు కూడా పరీక్షలు జరిగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంత రాయం లేకుండా చూడాలని విద్యాధికారి కోరారు.

# గిరిజన బాలికల కళాశాలలో రోడ్డు భద్రతా వారోత్సవాలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన సదస్సు లో భాగంగా ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వగిరిజన గురు కుల బాలికల పాఠశాల, కళాశాలలో శుక్రవారం ఇందల్వాయి పోలీసుల ఆ ధ్వర్యంలో కమ్యూనిటీ పోగ్రాంలో నిర్వహించారు. ఇందులో భాగంగా వి ద్యార్థినులకు రోడ్డు ప్రమాదాలతో జ రిగే నష్టాలు, ప్రమాదాలు జరగకుండా



తీసుకోవాల్సిన జా గ్రత్తలు, సైబర్ నేరాల పట్ల అవగా హన, సమాజంలో జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించటం జరిగింది.ఇందల్వాయి ఎస్సై జి.సందీప్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పోరం మండల అధ్యక్షులుగా నందిని



**ప్రజా పక్షం/మల్లాపూర్ :** మండల బిఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ ల ఫోరం ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. కాగా బిఆర్ఎస్ ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులుగా రేగుంట గ్రామ ఉపసర్పంచ్ గణవేని నందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహక రించిన పలు గ్రామాల్లో ఉపసర్పంచులకు నందిని మల్లేశులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు ప్రజాప్రతిని ధులు ఘనంగా సన్మానించారు. పాల్గొన్న వారిలో ఉపసర్పంచులు ,తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గ అధ్యక్షురాలుగా బోయిని జల

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** కోరుట్ల నియోజకవర్గ వార్డు మెంబర్ల పోరం అధ్యక్షురాలిగా పాత దామరాజు పల్లి గ్రామానికి చెందిన బోయిని జల నియమితులయ్యారు. ఈమెరకు రాష్ట్ర అధ్యక్షుడు జక్కని పరంధాము లు నియామక ఉత్తర్వులను జారీ చేశారు. మండలంలో కమిటీలు వేసి వార్డు మెంబర్ల బలోపేతం చేయాలని హక్కులకై నిరంతరం కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. కాగా బోయిని జలా నియమకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



**ప్రజాపక్షం/ముత్తారం :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సర్పంచ్ రాపెల్లి రాజయ్య అన్నారు.పెద్ద పల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ ఆదర్శ పాఠశాల, కళాశాలలోని మధ్యాహ్నం భోజనాన్ని సర్పంచ్ శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు ఆహారం అందించే సరుకుల నిల్వ గదిలో వంట సామగ్రి, స్టాక్ రిజిస్ట్రర్, విద్యార్థుల హాజరు పట్టిక, వంట గది, భోజనశాల, డార్మిటరీ పరిశీలించారు. పాఠ శాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధ్యాపకులకు సూచించారు.వంట పాత్రలు, బియ్యం శుభ్రం చేయడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిత్యం తాజా కూరగాయలను వినియోగించాలన్నారు. అనంతరం సర్పంచ్ రాపల్లి రాజయ్యను మధ్యాహ్నం భోజనం శాలువాలతో సన్మానించారు.వారి వెంట ఉప సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు ఉన్నారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఎన్నిక

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండల ఉపసర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడిగా మల్లాపూర్ ఉపసర్పంచ్ గడ్డం సోమరెడ్డి శుక్ర వారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలోని ఉప సర్పంచ్లు పాల్గొని అందరి అభిప్రాయ సేకరణ చేసి అధ్యక్షుడిగా సోమిరెడ్డిని ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షు డిగా చిట్టాపూర్ ఉపసర్పంచ్ ప్రణయ్, ప్రధాన కార్యదర్శిగా వాల్గోండా తండా ఉపసర్పంచ్ బానోత్ శ్రీనివాస్, లతోపాటు కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సోమారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను ఎన్నుకున్న ఉప సర్పంచ్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సోమారెడ్డిని పలువురు ప్రజాప్ర తినిధులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు ,తదితరులు ఉన్నారు.

# కెసిఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి

### ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ జాన్సన్ నాయక్..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** తెలంగాన తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలిచిందని భూక్యా జాన్సన్ నాయక్ తెలిపారు.ఖానాపూర్ నియోజకవర్గం లోని కడం మండల పలువురు నాయకులు గంగాపూర్ గ్రామంలోని పలు పార్టీలకు చెందిన 60 మంది కార్య కర్తలు జాన్సన్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను సాకారం చేసి ప్రజల ఆకాంక్ష లను నెరవేర్చిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని,కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్ర అభి వృద్ధి సాధించిందని,ముఖ్యంగా గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారాయని అన్నారు.సంక్షేమం,అభివృద్ధి రెండింటిని సమన్వయంగా అమలు చేసిన ఘనత బీఆ ర్ఎస్ ప్రభుత్వానిదేనని,ప్రజల పక్షాన నిలబడి నిరం తరం పనిచేసే పార్టీగా బీఆర్ఎస్ పై విశ్వాసం పెరిగి ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని,గంగాపూర్ గ్రామ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యక ర్తకు సముచిత గౌరవం,గుర్తింపు కల్పిస్తామని,పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో గ్రామాల్లో సమస్యలు విపరీ తంగా పెరిగాయని విమర్శించారు.కేసీఆర్ పాలనలో



గ్రామాలు అభివృద్ధి దిశగా నడిచాయని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలన వల్ల మళ్లీ గ్రామాలు వెనక్కి నెట్టబడుతున్నాయని,ప్రజల సమస్యలపై ధైర్యంగా పోరాడే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని అన్నా రు.ఈ కార్యక్రమంలఅఓ పార్టీ నాయకులు,( పజాప్రతి నిధులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని ఒడ్డేపల్లి గ్రామానికి చెందిన గూల బాలయ్య(42) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. బాలయ్య రోజూ మాదిరిగా చేపల వేట పూర్తి చేసుకుని గురువారం రాత్రి 8 గం.లకు తన ద్విచక్ర వాహనంపై నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి ఒడ్డేపల్లికి వెళ్తుండగా మార్గమద్యలో గోర్గల్ గేటు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో స్థానికులు చికిత్స కొరకు 108 అంబులెన్స్‌లో కామారెడ్డి ఆసుపత్రికి తరతలించి వారి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా బాలయ్య మృతిచెందినట్లు పేర్కొన్నారు. కాగా ఇదే చోట పది రోజుల క్రీతం రోడ్డు ప్రమాదం జరిగింది. 15 రోజుల క్రీతం గోర్గల్ గేటు సమీపంలో కల్వర్టుపై గుంత పడి గుంతను గమనించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు తరుచూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. 15 రోజుల క్రీతం కామారెడ్డి కలెక్టర్ ఈ మార్గంలో ప్రయాణిస్తుండగా ఈ గుంతలో పడి ఓ వ్యక్తి ప్రమాదానికి గురికాగా కలెక్టర్ స్వయంగా తన వాహనం ద్వారా సదరు వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికైనా సంబందిత శాఖ అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## నాణ్యమైన బియ్యాన్ని అందించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నేరడిగొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మ ధ్యాహ్న భోజన పథకానికి అందించే బియ్యన్ని నాణ్యమైనవి అందించాలని మం డలం తహసిల్దార్ కి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వినతి పత్రాన్ని అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ రైస్ గోడౌన్ నుంచి స్కూల్ పాయింట్ వరకు సప్లై చేయాలని,నాణ్యమైన బియ్యాన్ని అందించినట్టయితే పిల్లలకు నాణ్యమైన పోషక పదార్థాలు లభించే వీలుంటుందని ఇంతవరకు వచ్చిన బియ్యం కొత్తవి అవ్వడం వల్ల పిల్లలు కొంత ఇబ్బంది పడ్డారని అన్నారు.ఈ సందర్భంగా తాసిల్దార్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఆయా ఉపాధ్యాయ సం ఘాల నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కలెక్టర్,ఎస్పిలకు 'జర్నలిస్ట్'ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా అధికారులతో టియుడబ్ల్యూజె (ఐజెయు)నాయకుల భేటీ..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నూతన సంవత్సర సంబరాలను పురస్కరించుకుని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(టియుడబ్ల్యూజెఐజెయు)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌ని,జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ని యూనియన్ ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే జిల్లా సమాచార పౌరసంబంధాల శాక అధికారి(డిపిఆర్ఓ)విష్ణు కుమార్ని కూడా కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎస్పీ జిల్లా ప్రజలకు,విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ,వృత్తిపరమైన బాధ్యతల్లో



జర్నలిస్టులు మరింతద రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజెఐజెయు జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య,జిల్లా కోశాధికారి ప్రశాంత్,జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్ముల అశోక్,మనోజ్,వేణుగోపాల్,పోశెట్టి,కార్యదర్శి భాను ప్రసాద్,సంయుక్త కార్యదర్శి రాజేశ్వర్,జిల్లా సభ్యులు సుదర్శన్,వరప్రసాద్,డిఎస్ మధు,జహీర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని గాలీపూర్ జిల్లాపరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు టాటా ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచు జి.కిరణ్, ఉపసర్పంచు సత్యనారాయణ సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాస్‌రావు సమక్షంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టాటా ఏఐజీ భవిష్య ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రతన్ టాటా జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేసినట్లు చెప్పారు. వీటిని టాటా ఏఐఏ భవిష్య అసోసియేట్ సీఈఓ కమ్మరి మీనా హరీష్, అడ్వైజర్ రవికిరణ్‌లు డొనేట్ చేయడం జరిగింది.

## లక్ష్మణచాంద ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రావణి



**ప్రజాపక్షం/లక్ష్మణచాంద :** లక్ష్మణచాంద ఎస్సైగా శ్రావణి బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం లక్ష్మణచాంద నూతన ఎస్ఐగా శ్రావణి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ శ్రీనివాస్ నిర్మల్ టౌన్ ఎస్ఐగా బదిలీ కావడంతో అక్కడ పనిచేసిన శ్రావణి బదిలీపై ఇక్కడికి వచ్చారు.మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిసిబ్బం ది పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# మోడీ చిత్రపటానికి క్షిరాభిషేకం

**ప్రజాపక్షం/ముధోల్ :** మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని భగత్ సింగ్ చౌక్ వద్ద శుక్రవారం దేశ ప్రధాని చిత్రపాటానికి పాలాభిషేకం చేశారు.సంవత్సరానికి 6,000 గా ఉన్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 10,000 రూపాయలకు పెంచడంతో రైతులు హర్షము వ్యక్తంచేస్తూ మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు.పీఎం పాలన అంటే అన్నదాత క్షేమంకోరే పాలనా అని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బందు పథకం పేరును రైతు భరోసాగానే మార్చించే వారి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతు క్షేమం కొరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.ఇచ్చినా హామీలని మర్చి రైతులను మభ్యపెట్టడం తప్ప చేసిందేమీ లేదని వాపోయారు.ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన రైతులకు రైతు భరోసా ఎకరా



నికి 15000 రూపాయలు వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.లేని యెడలో రానున్న రోజుల్లో రైతుల నుండి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తాటివార్ దశరథ్,వార్డ్ సభ్యులు హంగిర్గ భోజన్న,మాధవ్ రావు పాటిల్,దేవోజీ మారుతీ,వీడీసీ సభ్యులు ఆనంద్ పాటిల్,వెంకాటపూర్ పోతన్న,జె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో జనవరి 4 ఆదివారం రోజున నేరడిగొండ సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి,సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్,ఉపసర్పంచ్ గులాబ్ సింగ్,ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ శిబిరంలో క్యాన్సర్ సర్జికల్,మొదలగు రోగాలకు సంబంధించి ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని,తెలిపారు.

## ముదిరాజ్ సన్మాన సభ కార్యక్రమాం విజయవంతం

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలో స్థానిక ఆర్కె కన్వెన్షనల్ లో ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేది ఆదివారం 11 గంటలక నిర్వహించనున్న నూతనంగా ఎన్నికైన సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని నిర్మల్ జిల్లా ముదిరాజ్ కోరు కమిటీ పిలుపునిచ్చింది.ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించినటువంటి ఉమ్మడి అదిలాబాద్ జిలా వ్యాప్తంగా గెలుపొందిన ముదిరాజ్ సర్పంచ్‌లు,ఉప సర్పంచులు వార్డ్ మెంబర్లకు సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వృద్ధులకు భాష్యం విద్యార్థుల అండ

### 34,500 రూపాయల విరాళం అందజేత..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** మానవీయ విలువలకు చిరునామాగా నిలుస్తూ నిర్మల్ పట్టణంలోని భాష్యం హైస్కూల్ విద్యార్థులు గొప్ప సేవా గుణాన్ని చాటుకున్నారు.మంచిర్యాల పట్టణంలోని శ్రీ సాయి వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు అండగా ఉండాలనే లక్ష్యంతో విద్యార్థులంతా ఏకమై విరాళాల సేకరణ చేపట్టారు.తమ వద్ద ఉన్న పోదుపు మొత్తాన్ని జమ చేయడమే కాకుండా,తమ పరిసరాల్లోని దాతల నుంచి కూడా నిధులను సేకరించి మొత్తంగా 34,500 రూపాయలను సమీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షుడు పూండ్ల సుధాకర్ రెడ్డి,డైరెక్టర్ ప్రియ కపిల్,కరస్పాండెంట్ కౌశిక్,ప్రిన్సిపాల్ ప్రశాంత్ మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థులు ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం గర్వకారణమని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు వారిలో దయ,బాధ్యత,మానవీయ విలువలను పెంపొందిస్తాయని,భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి పనుల్లో విద్యార్థులు ముందుండాలని ఆకాంక్షించారు.

## అటవీ హక్కుల చట్టని అమలు చేయాలి

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని దళిత గిరిజనులకు కల్పించిన అటవీ హక్కులను అమలు చేసి ఆదుకోవాలని లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్,శుక్రవారం మండల అటవీ అధికారి బెజ్జరాం గణేష్,ను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు.ముందుగాఆయనకు,మండల తహసిల్దార్,కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి సమస్యలు పరిష్కారమయ్యే దిశగా అడుగులు వేయాలని కోరారు.అటవీ అధికారులు గిరిజనులు భూములపై అజమాయిసి లేకుండా చూడాలని అన్నారు. ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.



## పరిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండల పాత తర్లపాడు గ్రామపంచాయతీ శుక్రవారం తనిఖీ చేసిన మండల ఎంపీఓ రత్నకర్ రావ్,ఈ సందర్భంగా తను మాట్లాడుతూ డ్రైడేలో భాగంగా పాత తర్లపాడు గ్రామాన్ని తనిఖీ చేయడం జరిగింది.గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఎంతవరకు పూర్తయినవి,గ్రామంలో పారిశుద్ధ పనులను పరిశీలించి,నిల్వ నీరు ఉండకుండా చూడాలని,ఇందిరమ్మ ఇంటి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లారెడ్డి,ఉపసర్పంచ్ సాయి,పంచాయతీ కార్యదర్శి సురేష్ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల,బైంసా ఆధ్వర్యంలో చారిత్రక క్షేత్ర పర్యటన

## మహిషాసుర పాదాలు-మహిషా

## గుట్ట-గట్టు మైసమ్మ ఆలయాల సందర్శన

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థుల్లో చారిత్రక అవగాహన,సాంస్కృతిక విలువలు,ఆధ్యాత్మిక దృక్పథం పెంపొందించాలనే మహత్తర లక్ష్యంతో ఒక విశిష్టమైన చారిత్రక క్షేత పర్యటనను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిషాసుర పాదాలు,మహిషా గుట్ట ప్రసిద్ధ గుట్టు మైసమ్మ ఆలయాలను సందర్శించారు.ఈ సందర్భంగా మహిషాసుర పాదాలకు సంబంధించిన పురాణ,చారిత్రక నేపథ్యం,సంబంధించిన ప్రాచీన కథనాలు,ఈ పాదాలు ఏ విధంగా ఏర్పడాయి మహిషాసురుడు ఎవరి చేత వధించబడ్డాడు వంటి అంశాలను చరిత్ర అధ్యాపకులు డాక్టర్ పి.గంగారెడ్డి విద్యార్థులకు సవివరంగా ,ఆసక్తికరంగా వివరించారు.చరిత్రను కేవలం పాఠ్యపుస్తకాల పరిమితిలో కాకుండా ప్రత్యక్షంగా ప్రదేశాలను సందర్శిస్తూ తెలుసుకోవడం వల్ల విద్యార్థుల్లో జ్ఞానపరమైన అవగాహన మరింతగా పెరిగిందని ఆయన తెలిపారు.అనంతరం విద్యార్థులు మహిషా గుట్టపై ఉన్న ప్రసిద్ధ గుట్టు మైసమ్మ ఆలయాన్ని సందర్శించారు.ఈ ఆలయానికి ఉన్న ఆధ్యాత్మిక విశిష్టత,భక్తుల అచంచల విశ్వాసం,ఈ ప్రాంత ప్రజల సంప్రదాయాలు,ఆచార వ్యవహారాల గురించి అధ్యాపకులు వివరించారు.మహిషాసుర పాదాలను స్థానిక ప్రజలు ఎంతో పవిత్రంగా భావిస్తూ,తరతరాలుగా అత్యంత జాగ్రత్తగా సంరక్షిస్తు రావడం విశేషమని తెలిపారు.ఇది ప్రజల ధార్మిక నిబద్ధతకు,సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే భావనకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన భక్తులు తమ కోరికలు నెరవేరుతాయని గాఢమైన విశ్వాసంతో ప్రార్థనలు చేస్తారని,అందుకే చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరచుగా ఇక్కడికి వస్తుంటారని అధ్యాపకులు వివరించారు.చారిత్రక ప్రాధన్యతతో పాటు ఆధ్యాత్మిక విలువలు కలిగిన ఈ ప్రాంతం విద్యార్థులకు ఒక జీవంత అధ్యయన కేంద్రంగా మారిందని వారు అభిప్రాయపడ్డారు.అదేవిధంగా మహిషాసురుడి పేరుతోనే మహిషా, మాయిస,మైష్య అనే పదాలు ఉద్భవించి,కాలక్రమంలో బైంసా అనే పేరుగా ఈ ప్రాంతం ఏర్పడినట్లు చరిత్ర చెబుతోందని విద్యార్థులకు వివరించారు.ఇది బైంసా పట్టణానికి ఉన్న పురా




తన చారిత్రక నేపథ్యాన్ని మరింతగా తెలియజేస్తుందని పేర్కొన్నారు.ఈ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థుల్లో,చరిత్ర,పురాణాలు,స్థానిక సంస్కృతి,ఆధ్యాత్మిక విలువల పట్ల అవగాహన మరింతగా పెరిగిందని అధ్యాపకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ళ బుచ్చయ్య,అనుమతితో ఇంచార్ ప్రిన్సిపల్ కె.రఘునాథ్,డా.భీమారావు ,డా. పవన్ కుమార్ పండే,డా.యం. శంకర్, ఎ.రా జు,డా .జాదవ్ ఓం ప్రకాష్,డా.సంతోష్ కుమార్ ,డా. నహీదా,డా.కల్పన,రామ్మోహన్,రాజయ్య,సురేందర్, కిషన్,శ్రావణ్య,అర్షియా సుల్తానా,ఉజ్మా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తోటి ఉపాధ్యాయుడికి అండగా రాఘవేంద్ర విద్యాసంస్థలు

**ప్రజాపక్షం / జన్నారం :** మంచిర్యాల జిల్లా జన్నారంలోని రాఘవేంద్ర విద్యా సంస్థల్లో స్పోర్ట్స్ టీచర్‌గా పనిచేస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న సురిమిల్ల రాకేష్ చికిత్స నిమిత్తం సేకరించిన రూ.1.50 లక్షల ఆర్థిక సాయాన్ని రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత చంద్రశేఖర్ శుక్రవారం అందజేశారు. దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన రాకేష్ మెదడులో రక్త సరఫరా నిలిచిపోవడంతో కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఆపరేషన్ కోసం రూ.15 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో ఎర్ర చంద్రశేఖర్ పిలుపు మేరకు ఉపాధ్యాయులు, సిబ్బంది స్పందించి ఈ మొత్తాన్ని సమకూర్చారని వివరించారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి 9182407410 నంబర్‌కు ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయం అందించాలని కోరారు.

# ఘనంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం / కాసిపేట :** రమణారెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజాసేవలో ముందుండాలని నాయకులు ఆకాంక్షించారు. కాసిపేట మండలం దేవాపూర్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, స్నేహితుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, స్నేహితులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరిస్తేనే ప్రాణాలకు రక్ష : ఎస్ఐ మధుకర్




**ప్రజాపక్షం / కెరమెరి :** రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ మధుకర్ సూచించారు. శుక్రవారం కెరమెరిలో సాకాడ నుంచి సాకాడ ఎక్స్ రోడ్ వరకు హెల్మెట్ వాడకంపై నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. చట్టానికి భయపడి కాకుండా మన ప్రాణాల విలువను గుర్తించి హెల్మెట్ వాడకాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం ఎదుర్కొనే ఇబ్బందులను ప్రతి ఒక్కరూ ఆలోచించాలని పేర్కొన్నారు. ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, నేరాల నిర్మూలనతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, వాహనదారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలి

**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను కేంద్ర ప్రభుత్వం గుర్తించకపోవడం బిసి మహిళల పట్ల వివక్ష చూపడమేనని జాతీయ బిసి హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐబి చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ బిసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. మహిళలు వంటింటికే పరిమితమై మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్న కాలంలోనే సావిత్రిబాయి చదువుకొని ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారని గుర్తుచేశారు. అణగారిన వర్గాలకు చదువు ప్రాముఖ్యతను తెలిపి అనేక పాఠశాలలు స్థాపించిన ధీరవనిత అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ఆమెకు సరైన గుర్తింపు ఇవ్వాలంటే ఆమె జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని, భారతరత్న ప్రకటించి కేంద్ర సెక్రటేరియట్ లో విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శాఖ పోరి భీమ్సేన్, రాష్ట్ర బిసి నాయకులు గజెల్లి వెంకటయ్య, చంద్రమౌళి, రాజన్న చారి, అంజయ్య, బిక్షపతి, సతీష్, అశోక్, భీం రావ్ తదితరులు పాల్గొన్నారు.



# వసతులు సద్వినియోగించుకొని రాణించాలి




**ప్రజాపక్షం / జైనూర్ :** ప్రభుత్వం ద్వారా అందించబడుతున్న వసతులను సద్వినియోగించుకొని ఉన్నత చదువుల్లో రాణించాలని సన్ రైజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్, మాజీ ఎంపిటిసి అర్జులాల అన్నారు. శుక్రవారం జైనూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన స్పోర్ట్స్ యూనిఫామ్, క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అన్ని వసతులు కల్పిస్తూ విద్యను అందిస్తోందని, ఇందులో భాగంగానే ఈ ఉర్దూ పాఠశాలను పదో తరగతి వరకు ఉన్నతీకరించారని గుర్తుచేశారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో నూతనంగా వార్డు సభ్యులుగా ఎన్నికైన షేక్ రహీం, మజార్, షఫీక్ అన్సారీలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆయేషా, ఉపాధ్యాయులు నాజిమా, సోము, మాజీ ఉపసర్పంచ్ షేక్ అబ్బు, ముబారక్, ఖయ్యూం, ఈసా, కరీం, సోహెల్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ దిశగా విజనరీ పాఠశాలలు

**ప్రజాపక్షం / జన్నారం :** వికసిత్ భారత్ సాధనలో భాగంగా సృజనాత్మకత, సామర్థ్యం, విలువలతో కూడిన యువతను తీర్చిదిద్దేందుకు విజనరీ పాఠశాలల నిర్మాణం ఆవశ్యకమని స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల జన్నారంలోని స్లేట్ ఎక్సలెన్స్ స్కూల్‌లో స్కూల్ ఎంపవర్‌మెంట్ అండ్ అడ్వాన్స్‌మెంట్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరివర్తన్ నాయకత్వ రూపాంతర శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విజనరీ పాఠశాల నాయకుల ద్వారానే ఉత్తమ యువత రూపుదిద్దుకుంటుందని తెలిపారు. కోర్ ఐడియాలజీ, స్పష్టమైన దూరదృష్టి ఆధారంగా శాశ్వతమైన విద్యాసంస్థలను నిర్మించడంపై సదస్సులో చర్చించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన 30 మంది పాఠశాల కరస్పాండెంట్లు ఇందులో పాల్గొన్నారు. వెధం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ సత్యపు శ్రీనివాస్ రెడ్డి దైనందిన నాయకత్వ క్రమశిక్షణలపై శిక్షణ ఇచ్చారు. దృష్టిని రోజువారీ కార్యాచరణగా ఎలా మార్చుకోవాలో వివరించారు. స్లేట్ ఎక్సలెన్స్ స్కూల్ విజనరీ పాఠశాలల నూతన నెట్‌వర్క్‌కు వేదికగా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యపు శ్రీనివాస్ రెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.



# ఆదివాసీ భవన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం / కెరమెరి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు సూచించారు. శుక్రవారం కెరమెరి మండల కేంద్రంలోని కుమురం భీం ఆదివాసీ భవన్‌లో నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి రాజ్ గోండ్ సేవా సమితి, ఆదివాసీ నాయకులతో కలిసి ఆయన ముగ్గు పోసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.2 లక్షల నిధులతో మరుగుదొడ్లు మంజూరయ్యాయని తెలిపారు. వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి అందుబాటులోకి తేవాలన్నారు.

# పదో తరగతిలో వంద శాతం ఫలితాలు సాధించాలి

**ప్రజాపక్షం / కాసిపేట :** పదో తరగతిలో వందకు వంద శాతం ఫలితాలు సాధించాలని మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం నాయక్ ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాల మేరకు శుక్రవారం కాసిపేట మండలంలోని రేగులగూడా ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు గల భోజనం అందించాలని, వంటకు తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులు ఉపయోగించాలని ఆదేశించారు.



# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘ సభ్యులకు సర్పంచులు చీరలు పంపిణీ చేశారు. శుక్రవారం పెంచికలపేట్ మండలంలోని అగర్ గూడ, దరోగపల్లి గ్రామ పంచాయతీలలో సర్పంచులు అల్లూరు రాజేశ్వరి, బొట్టుపల్లి కృష్ణవేణి ఆధ్వర్యంలో ఈ చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు హరీష్ రాజు, ఎస్ఎస్‌జి సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సహజ సాగుతోనే నాణ్యమైన పంటలు



ప్రజాపక్షం / మందమర్రి : రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా నాణ్యమైన పంటలు పండించవచ్చని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నల్ల మహేష్ రెడ్డి అన్నారు. మందమర్రి మండలం ఆదిలిపేట గ్రామంలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ ఆధ్వర్యంలో రైతులకు సహజ వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహజ సాగులో నేల ఆరోగ్యం కీలకమని, పశువుల పేడ, వర్మీ కంపోస్ట్, పచ్చి రొట్ట ద్వారా సేంద్రీయ కర్బనాన్ని పెంచుకోవాలని సూచించారు. బీజామృతంతో విత్తన శుద్ధి, పురుగుల నివారణకు వేప కషాయం, బ్రహ్మాస్త్రం, అజ్ఞాస్త్రం వంటి కషాయాలను రైతులే తయారు చేసుకునే విధానాన్ని వివరించారు. చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోతు ప్రసాదు మాట్లాడుతూ గ్రామంలో 125 మంది రైతులతో 125 ఎకరాలలో సేంద్రియ పద్ధతుల్లో సాగు చేయడానికి శిక్షణ ఇస్తామన్నారు. వేప కషాయం, ట్రైకోడెర్మా విరిడి వంటి వాటిని సబ్సిడీపై అందిస్తామని తెలిపారు. రైతులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి కోరారు. రసాయనాలను నివారించి జీవామృతం వినియోగించాలని వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. సర్పంచ్ నెండుగూరి పున్నం, ఉప సర్పంచ్ రాజన్న, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై గ్రామసభలో చర్చ

ప్రజాపక్షం / పెంచికలపేట్ : గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ సమస్యలపై గ్రామసభలో చర్చించామని సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పెంచికలపేట్ మండలంలోని చేడ్వాయి గ్రామ పంచాయతీలో ఆయన అధ్యక్షతన పాలకవర్గంతో, ప్రజలతో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, నెలకొన్న సమస్యల పరిష్కారంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నానాజీ, వార్డు సభ్యులు గంగుబాయి, శ్యామ్ రావు, పంచాయతీ కార్యదర్శి జయశ్రీ, గ్రామస్తులు బండన్న, రవి, ప్రకాశ్ బాబు, మాధవ్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటకు గుత్ప నీరు

ప్రజాపక్షం / నందిపేట్ : ఈ యాసంగి పంటకు గుత్ప నీటితో చెరువులు, కుంటలు నింపి పంటలు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాటపై నీటిపారుదల అధికారులు గుత్ప నీటిని వదిలారు. ఈ యాసంగి పంట ఎలాగైనా దక్కించుకునేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు. ఐదు మండల గ్రామాలకు ఈ నీరు అందనుంది. నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచించారు.

# నీలా గ్రామ పంచాయతీ తొలి సమావేశం

### గ్రామాభివృద్ధే లక్ష్యంగా చర్చలు



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని నీలా గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం కొలువుదీరిన తరువాత శుక్రవారం మొదటి అధికారిక సమావేశాన్ని నిర్వహించుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి సర్పంచ్ యోగేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచి, వార్డు సభ్యులతో కలిసి గ్రామానికి సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన నిధుల వినియోగం, గత బకాయిలు, రాబోయే ఆదాయ వనరులపై సభ్యులతో చర్చించారు. గ్రామంలో తాగునీటి సమస్య, మురుగు కాలువల నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌళిక వసతుల కల్పనపై వార్డు సభ్యులు చర్చకు తీసుకవచ్చారు. రాబోయే రోజుల్లో నీలా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రాధాన్యతను చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచి యోగేష్ మాట్లాడుతూ.. వార్డు సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని హామీనిచ్చారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ ప్రతి వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించడమే తమ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థల కేటాయింపు



ప్రజాపక్షం / కౌటాల : కౌటాల గ్రామ పంచాయతీలో శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలం కేటాయింపునకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. శుక్రవారం కౌటాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నక్క శంకర్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని, దుమ్ము లేకుండా వారానికి రెండు రోజులు వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రధాన రహదారిని శుభ్రం చేయాలని నిర్ణయించారు. అలాగే వంద శాతం ఇంటి పన్నులు, మార్కెట్ వసూళ్లు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ డబ్బా గోపాల్, 11 మంది వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ డ్రెస్‌ల పంపిణీ



ప్రజాపక్షం/మాక్లూర్ : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు స్కూల్ డ్రెస్సలను శుక్రవారం అందజేశామన్నారు. కార్యక్రమంలో ఏంఈఓ, కార్యదర్శి సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు



ప్రజాపక్షం/బోధన్: జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బోధన్ పట్టణంలోని వివేకానంద పాఠశాల, సాలూరా మండలంలోని ప్రజ్ఞశ్రీ పాఠశాలలో శుక్రవారం బోధన్ మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మణికాంత్‌లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ.. వాహనాలు నడపరాదని అన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఆయన కోరారు. 18ఏళ్ల లోపు వారు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని విద్యార్థుల తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇచ్చి వారి మరణాలకు కారకులు కాకూడదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ సీఐ వెంకట్ నారాయణ, ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాపక్షం / మందమర్రి : వ్యాపారస్తుల సమస్యలను దగ్గరుండి తెలుసుకుని పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని పాత బస్టాండ్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్ష అభ్యర్థి గుడికందుల రమేష్ అన్నారు. మందమర్రి పాత బస్టాండ్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో పాత బస్టాండ్‌లోని రాజేష్ టెంట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వ్యాపారస్తులు, యువకులతో కలిసి ర్యాలీగా కేంద్రానికి చేరుకున్నారు. ఎల్లప్పుడూ వ్యాపారస్తులకు అందుబాటులో ఉంటూ వారి హక్కుల సాధనకు పోరాడతానని హామీ ఇచ్చారు. త్వరలోనే వ్యాపారస్తుల అభివృద్ధి కోసం ప్రత్యేక మ్యానిఫెస్టో విడుదల చేస్తానని తెలిపారు. యువకులకు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే సంఘం మరింత చురుకుగా పనిచేస్తుందని, సీనియర్ల సలహాలతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఎన్నికల కమిటీ ఇంచార్జ్ రాజేష్, ఈసీ సభ్యులు, సీనియర్, వ్యాపారులు పాల్గొన్నారు.

## ఎంకేయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానించిన నాయకులు



ప్రజాపక్షం/మోర్తాడ్: కరీంనగర్‌లో జరిగిన భీమా కోరెగావ్ శౌర్య దివస్ విజయోత్సవ్‌కు అంబేద్కర్ యువజన సంఘం, ఎంకేయూఎఫ్, స్ట్రగుల్ ఫర్ జస్టిస్ ఆహ్వానం మేరకు నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల నాయకులు కరీంనగర్ వెళ్లారు. మోర్తాడ్ మండల కేంద్రానికి చెందిన ఎంకేయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, స్ట్రగుల్ ఫర్ జస్టిస్, రాష్ట్ర కన్వీనర్ మాస్టర్ దయానంద్ ను ఎంకేయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రౌతు రవికుమార్‌లు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్‌సి, ఎస్టి టిజిఎల్‌ఏ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : నిజామాబాద్ జిల్లా ఎస్‌సి, ఎస్‌టి, తెలంగాణ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను డిఐఈఓ టి. రవికుమార్ శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి, టిజిఎల్‌ఏ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజేష్, జనరల్ సెక్రెటరీ పర్శరాములు, జిల్లా ప్రిన్సిపాల్ అసోసియేషన్ అధ్యక్షులు చిన్నయ్య, జనరల్ సెక్రెటరీ రాజీయొద్దీన్, బుద్దిరాజ్, శ్రీనాథ్, జిల్లా అధ్యక్షులు భాస్కర్, జనరల్ సెక్రెటరీ జయానంద్, 475 జిల్లా అధ్యక్షులు లక్ష్మి నారాయణ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## రెచ్చిపోయిన గ్రామసింహాలు

### ఒక్కరోజే ముగ్గురిపై దాడి
### పట్టించుకోని అధికారులు



ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండలకేంద్రంలో శుక్రవారం ముగ్గురిపై కుక్కలు దాడి చేయటంతో తీవ్రంగా గాయాలపాలైన బాలకిషన్‌ను మెట్‌పల్లి ఆస్పత్రికి తరలించారు. ఇద్దరికి స్థానిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేశారు. గ్రామ వీధిలో పదుల సంఖ్యలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను వెంబడించి గాయాల పాలు చేస్తున్నాయి. వీధి కుక్కల నియంత్రణకు వాటి నుంచి వచ్చే వ్యాధులపై అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు వాహనదారులు బయటకు రావలంటేనే వీధి కుక్కల బెడదతో భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని స్థానికులు సర్పంచ్, కార్యదర్శి, గ్రామాభివృద్ధి కమిటీలను కోరుతున్నారు.

## సిసి కెమెరాలు నిరంతరం పర్యవేక్షించాలి

ప్రజాపక్షం / కాసిపేట : బ్యాంక్ లోపల బయట ఏర్పాటు చేసిన అన్ని సిసి కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో నిరంతరం తనిఖీ చేయాలని కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు సూచించారు. శుక్రవారం కాసిపేటలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకును ఆయన సందర్శించి భద్రతా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ప్రాంగణంలో అమలులో ఉన్న భద్రతా చర్యలను పరిశీలించారు. ప్రవేశ నిష్క్రమణ ద్వారాలు, క్యాష్ కౌంటర్లు, లాకర్ రూమ్, ఏటిఎం ప్రాంతాల్లో స్పష్టమైన కెమెరా కవరేజ్ ఉండేలా చూడాలని ఆదేశించారు. సిసి కెమెరా ఫుటేజ్ ను భద్రపరచి అవసరమైనప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. బ్యాంక్ ప్రాంగణం లోపల బయట తగినంత వెలుతురు ఉండేలా చూడాలని, అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో నిర్ధారించాలని సూచించారు. ఏవైనా భద్రతా సమస్యలు ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని తెలిపారు. భద్రతా సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సూచనలను తప్పనిసరిగా అమలు చేస్తామని బ్యాంక్ మేనేజర్ తెలిపారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్

ప్రజాపక్షం/బోధన్: బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో శుక్రవారం మోస్రా మండలం గోవూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మధ్యంతర పరీక్షల రిపోర్ట్ ఆధారంగా 6వ తరగతి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

